# 'పది'కి పకడ్బందీ..

**ఏలూరు, మార్చి12, (ఆంధ్ర ప్రభ బ్యూరో):** రాష్ట్రంలో మార్చి 17వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే పదోతరగతి పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి బుధవారం ఎస్.ఎస్.సి పరీక్షలకు సంసిద్ధత, రాబోయే కలెక్టర్ల కాన్ఫరెన్స్ కోసం సూచనలు, స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం, సానుకూల ప్రజా అవగాహన, పి4 మోడల్ సర్వే, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా పదోతరగతి పరీక్షల నిర్వహణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు, ఇతర చర్యలపై పలు కీలక సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లను అనుమతించరాదని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వణపై సోషల్ మీడియాలో ఎటువంటి రూమర్ల కు తావులేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి 24, 25 తేదీల్లో నిర్వహించే కలెక్టర్ల కాన్ఫరెన్స్ కు సంసిద్ధత కావాలన్నారు. ప్రతీ నెలా మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛఆంధ్ర దివాస్ కార్యక్రమాన్ని అర్దవంతంగా నిర్వహించా లన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు. సానుకూల ప్రజా అవగాహన, పి4 మోడల్ సర్వే, తదితర అంశాలకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణ రూపొందించు కోవాలన్నారు. ఏలూరు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, వివిధ శాఖల జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వారు నిర్ధేశించిన అంశాలపై సమగ్ర నివేదికలను రూపొందించా లన్నారు. మార్చి 17 నుంచి మొదలయ్యే పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్షా పత్రాలు భద్రపర్చే కేంద్రంలో సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలన్నారు. మార్చి 17 నుండి 31 వరకు 10 వ తరగతి రెగ్యులర్ వారికీ, 17 నుండి మార్చ్ 28 వరకు ఓపెన్ స్కూల్స్ విద్యార్ధులకు 10 వ తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుండి 12.45 వరకు జరుగుతాయ న్నారు. రెగ్యులర్, ప్రైవేటు కలిపి జిల్లాలో 133 కేంద్రా ల్లో 25,179 మంది విద్యార్ధులు హాజరు కానున్నారని తెలిపారు. ఓపెన్ స్కూల్స్ నుండి 793, మంది విద్యార్ధులకు గానూ 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్ధులకు ఇబ్బంది కలగకుండా పరీక్షల సమయంలో అవసరమగు బస్సులను నడపాలని, సంబంధిత సమయాలను ముందుగా ప త్రికా ముఖంగా తెలియజేయాలని ఆర్.టి.సి అధికారులను ఆదేశించారు. ఈ పరీక్షలు కట్టుదిట్టంగా, ఎక్కడా కాపీ జరగకుండా నిర్వహించాలన్నారు. పరీక్షలు నిర్వహించే సమయంలో అన్నిపరీక్షా కేంద్రాల పరిధిలో 163-బి సిఆర్ పిసి సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ కేంద్రాలను, నెట్ సెంటర్లను మూసి వేయాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు ముందసు గా పరిశీలన చేసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిపివో వాసుదేవరావు, డిఈఓ వెంకట లక్ష్మమ్మ, డివిఈఓ ప్రభాకరరావు, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి. సాల్మన్ రాజు, డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్, డ్వామా సుబ్బారావు , డిపివో కె. అనురాధ, ఆర్ టి సి డిఎం బి. వాణి,డిఎంహెచ్ఓ డా. ఆర్. మాలిని, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

## చెట్టుకింద ముత్యాలమ్మ జాతర ప్రారంభం



**మొగల్తూరు, మార్చి12, (ఆంధ్రప్రభ):** మొగల్తూరు పంచాయ తీ కుక్కలవారితోట గ్రామంలో వేంచేసి యున్న చెట్టుకింద ముత్యాలమ్మ అమ్మ వారి జాతర మహోత్సవాలు ప్రారంభ మయ్యాయి. గ్రామ సంఘం ఆధ్వర్యం లో ప్రతీ ఏటా ఉగాది సమయంలో ఈ అమ్మవారి జాతర నిర్వహించడం ఆనవాయితీ. జాతర మహోత్సవాల్లో బాగంగా బుధవారం అమ్మవారి ఆలయం వద్ద పందిర నిర్మాణానికి శంకుస్థాపన చేసి అమ్మవారికి పూరి గుడిసె నిర్మించారు. గ్రామంలో అమ్మవారికి హరతులు ఇచ్చి గ్రామోత్సవం నిర్వహించారు. నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు

## లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు



**పెదపాడు, మార్చి, 12: (ఆంధ్రప్రభ):** ఇటీవల ఏలూరు జిల్లాలోనీ చొదిమెళ్ళ సమీపంలో ప్రైవేట్ ట్రావెల్ బస్సు బోల్తా పడిన సంఘటనలు ఇంకా మరువకముందే మరో ప్రమాదం చోటు చేసుకుంది.. తాజాగా బుధవారం తెల్లవారుజామున 4:00 గం. 16 నెంబర్ జాతీయ రహదారిపై పెదపాడు మండలం కలపర్రు టోల్గేట్ సమీపంలోని రామచంద్ర రావు ఇంజనీరింగ్ కాలేజీ వద్ద లారీని తప్పించబోయి ఆర్టీసీ బస్సు వెనుక నుండి ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది.. బస్సులో వారందరూ నిద్రమత్తులో ఉండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదంలో సుమారు 12 మందికి గాయాలయ్యాయి. బస్సు కాకినాడ నుండి గుంటూరు వెళ్తుండగా ఈ ఘటన బాధితులు తెలిపారు.. ప్రమాద బాధితులను ఏలూరు సర్వజన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.. చికిత్స పొందుతున్న బాధితులను ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ చైర్మన్ ,బోర్డు డైరెక్టర్ రెడ్డి అప్పలనాయుడు పరామర్శించారు.. రామచంద్ర ఇంజినీరింగ్ కాలేజీ వద్ద ఈ దుర్ఘటన జరగడం చాలా బాధాకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని, వారికి అవసరమైన సహాయం అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు వెంట ఏలూరు డిపో అసిస్టెంట్ మేనేజర్ మురళి, స్టేషన్ మేనేజర్ కుమారి, ఏలూరు ఆర్టీసీ అధికారులు, జనసేన నాయకులు ఉన్నారు.

## ఫోక్సో కేసులో జీవిత ఖైదు..

**నర్సాపురం, మార్చి 12, (ఆంధ్ర ప్రభ):** మైనర్ బాలికపై అత్యాచారం కేసులో పోక్సో కోర్టు ముద్దయికి జీవిత కాలం శిక్ష విధించింది. జీవిత ఖైదు తో బాటు రూ 50వేలు జరిమాన కూడా విధించింది. బుధవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణం లోని రెల్లి కాలని అరుంధతి పేటకు చెందిన ముద్దాయి పెడారి నరసింహరాజు మైనర్ బాలికపై అత్యాచారం చేసినట్లుగా 12 సెప్టెంబర్ 2017లో పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది. 26సెప్టెంబర్ 2020 లో పోక్సో కోర్టు కేసు ఫైనల్ కాగా 18మంది సాక్షులను విచారించారు. నేరం రుజువు కావడంతో పోక్సో కోర్టు జడ్జి బి లక్ష్మి నారాయణ బుధవారం ఇచ్చిన తీర్పులో ముద్దయికి కఠిన కారాగార శిక్ష తో కూడిన జీవిత ఖైదు ను విధించింది. అప్పటి ఎస్ ఐ కె చంద్ర శేఖర్ కేసు నమోదు చేయగా అప్పటి డీ ఎస్పి జీ పూర్ణ చంద్రరావు కేసు ధర్యాప్తు చేశారు. ఏపీపీ మారిశెట్టి వెంకటేశ్వరరావు , ఆర్గ్యుమెంట్ సమయంలో ఏపీపీ బ్రహ్మయ్య వాదించి ముద్దాయికి శిక్ష పడటంలో సహకరించారు. ముద్దాయికి శిక్ష పడటంలో, సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టడం లో పశ్చిమగోదావరి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీమ్ అస్మి , తదితరులు సహకరించినట్లు ఎస్ ఐ తెలిపారు.

## 15న ఉయ్యూరులో జాబ్ మేళా

**మచిలీపట్నం మార్చి 12(ఆంధ్రప్రభ) :** నైపుణ్యాల అభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ది.15.03.2025 శనివారం నాడు ఉయ్యూరు లోని AG & SG Siddhartha College of Arts & Science కళాశాల నందు "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు లిడిస్ట్రిక్ట్ కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ శ్రీ డి.కె. బాలాజీ, ఐఏఎస్ గారు తెలియజేసారు. ఈ జాబ్ మేళాలో, హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, కురాకు ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, టెక్నోటాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఉపాధి కల్పన అధికారి విక్టర్ బాబు మరియు APSSDC సంస్థ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీ లలో గల ఉద్యోగాలకు ఐటిఐ(ఫిట్టర్స్), ఇంటర్, డిగ్రీ, పీజీ పూర్తిచేసిన 18 నుండి 28 సంవత్సరాల లోపు వారు అర్హులని, ఎంపిక అయిన వారికి ఆసక్తికర వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, మార్చ్ 15న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి మరియు తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration లింక్ నందు తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి, సదరు జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్, PAN మరియు సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని, మరిన్ని వివరాలకు 79813 68429, 88851 59008, 70320 42989 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.


**CHANGE OF NAME**

I, **NAGA PHANINDRA GUNNAM** (Old Name) resident of At 1-47, H.LINGAPALEM RAMANNAGUDEM ELURU-534426, A.P, Hence I have Changed My Name to **GUNNAM NAGA PHANEENDRA** (New Name) W/o. GUNNAM RAVI KUMAR, hereafter My Name is Known As **GUNNAM NAGA PHANEENDRA** (New Name) W/o. GUNNAM RAVI KUMAR


### గ్రామపంచాయతీ కార్యాలయము, తక్కెళపాడు, మండవల్లి మండలము
### టెండరు ప్రకటన తేది.06-03-2025

ఏలూరు జిల్లా, మండవల్లి మండలం తక్కెళపాడు గ్రామ పంచాయతీకి 2025-2026 సం॥ము అనగా ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు ఒక సంవత్సర కాలమునకు రోజువారి కాంట్రాక్టు లేబర్ పద్ధతిపై 1 వ్యక్తి సేవలు అవసరమైనందున ది. 15-03-2025వ తేదీ మధ్యాహ్నం 1.00 గం॥ల వరకు సదరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 4.00 గం॥లకు అప్పటికి హాజరైన టెండరు దారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పోస్టు వివరము | టెండరు కాలము | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | పారిశుద్య పనులు నిర్వహణ (స్వీపరు)-1 | ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు | రూ.1,000/- |

గమనిక : 1. గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతలు ఇవ్వబడును, పంచాయతీలోని అన్ని పనులు చేయవలెను.

సం/- **చేబ్రోలు సుధారాణి**, సర్పంచ్, గ్రామ పంచాయతీ, తక్కెళపాడు

సం/- **ఆర్. గిరిజా కుమారి**, కార్యదర్శి, గ్రామ పంచాయతీ, తక్కెళపాడు

### గ్రామ పంచాయతీ కార్యాలయం, లోకుమూడి, మండవల్లి మండలం.
### టెండరు ప్రకటన తేది:13-03-2025

ఏలూరు జిల్లా, మండవల్లి మండలము, లోకుమూడి గ్రామ పంచాయతీలో ఈ క్రింది చూపబడిన పనులు కాంట్రాక్టు పద్ధతిలో నిర్వహించుటకు ది. 15-3-2025వ తేదీ మధ్యాహ్నం 12.00 గంటల వరకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. సదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 2.00 గంటలకు టెండరుదార్ల సమక్షములో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి పొందిన వేరొకరిచే గానీ టెండర్లు తెరువబడును. ధరావత్తు రూ. 1,000/-లు లేదా దానికి సమానమగు జామీను పత్రము టెండరు తేదీ జతపరచి దాఖలు చేసుకొనవలెను. మిగిలిన వివరములు కొరకు గ్రామపంచాయతీ పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

| వ.నెం | పని వివరము | కాలము | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | రక్షిత మంచినీటి సరఫరా పథకము నిర్వహణ-1 వ్యక్తి | ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు | రూ.1000/-లు |
| 2. | పారిశుద్య పనులు నిర్వహణ (స్వీపరు)-1 వ్యక్తి | ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు | రూ.1000/-లు |

నోట్ : 1. టెండరు దార్లకు పనిపట్ల ఎటువంటి హక్కులు ఉండవు. 2. టెండరుదార్లు పూర్తిగా గ్రామపంచాయతీ నిబంధనలకు లోబడి పనిచేయువలెను. 3. పంచాయతీ నగదు నిల్వనుబట్టి జీతములు చెల్లింపులు చేయబడును. 4. గతములో పనిచేసి అనుభవము ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

**(సం॥) కరేటి నాగమణి**, సర్పంచ్, గ్రామపంచాయతీ, లోకుమూడి

**(సం॥) ఆర్. గిరిజా కుమారి**, కార్యదర్శి, గ్రామపంచాయతీ, లోకుమూడి

### గ్రామ పంచాయతీ కార్యాలయం, చావలిపాడు, మండవల్లి మండలం.
### టెండరు ప్రకటన తేది:13-03-2025

ఏలూరు జిల్లా, మండవల్లి మండలము, చావలిపాడు గ్రామ పంచాయతీలో ఈ క్రింది చూపబడిన పనులు కాంట్రాక్టు పద్ధతిలో నిర్వహించుటకు ది. 15-3-2025వ తేదీ ఉదయం 11.00 గంటల వరకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. సదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3.00 గంటలకు టెండరుదార్ల సమక్షములో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి పొందిన వేరొకరిచే గానీ టెండర్లు తెరువబడును. ధరావత్తు రూ. 1,000/-లు లేదా దానికి సమానమగు జామీను పత్రము టెండరు తేదీ జతపరచి దాఖలు చేసుకొనవలెను. మిగిలిన వివరములు కొరకు గ్రామపంచాయతీ పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

| వ.నెం | పని వివరము | కాలము | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | రక్షిత మంచినీటి సరఫరా పథకము నిర్వహణ-1 వ్యక్తి | ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు | రూ.1000/-లు |
| 2. | పారిశుద్య పనులు నిర్వహణ (స్వీపరు)-1 వ్యక్తి | ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు | రూ.1000/-లు |

నోట్ : 1. టెండరు దార్లకు పనిపట్ల ఎటువంటి హక్కులు ఉండవు. 2. టెండరుదార్లు పూర్తిగా గ్రామపంచాయతీ నిబంధనలకు లోబడి పనిచేయువలెను. 3. పంచాయతీ నగదు నిల్వనుబట్టి జీతములు చెల్లింపులు చేయబడును. 4. గతములో పనిచేసి అనుభవము ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

**(సం॥) తలారి ధనలక్ష్మి**, సర్పంచ్, గ్రామపంచాయతీ, చావలిపాడు

**(సం॥) ముదినేని కొండలు**, కార్యదర్శి, గ్రామపంచాయతీ, చావలిపాడు

### గ్రామపంచాయతీ కార్యాలయము, పుట్లచెరువు, మండవల్లి మండలము
### టెండరు ప్రకటన తేది.06-03-2025

ఏలూరు జిల్లా, మండవల్లి మండలం పుట్లచెరువు గ్రామ పంచాయతీకి 2025-2026 సం॥ము అనగా ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు ఒక సంవత్సర కాలమునకు రోజువారి కాంట్రాక్టు లేబర్ పద్ధతిపై 1 వ్యక్తి సేవలు అవసరమైనందున ది. 15-03-2025వ తేదీ మధ్యాహ్నం 12.00 గం॥ల వరకు సదరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 3.00 గం॥లకు అప్పటికి హాజరైన టెండరు దారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పోస్టు వివరము | టెండరు కాలము | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | మంచినీటి పథకం నిర్వహణ (మోటార్ ఆపరేటర్)-1 | ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు | రూ.1,000/- |

గమనిక : 1. గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతలు ఇవ్వబడును, పంచాయతీలోని అన్ని పనులు చేయవలెను.

సం/- **గురుగుబెల్లి వెంకటేశ్వరరావు**, సర్పంచ్, గ్రామ పంచాయతీ, పుట్లచెరువు

సం/- **సజ్జా వెంకట రాధిక**, కార్యదర్శి, గ్రామ పంచాయతీ, పుట్లచెరువు

### శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క, దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **27 మార్చి, 2025**న మ॥**03.00**గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 101042519292 | పెనుగొండ శ్రావణి | తండ్రి పెనుగొండ చిన్నబ్బులు | ఇంటి నెం.36, ఎస్సి కాలనీ, అగడాల లంక, అగడాల లంక, పశ్చిమగోదావరి, ఆంధ్రప్రదేశ్ - 534427 | 08-12-2023 | 22,270.74 |
| 2. | జూబ్లీహిల్స్ | 103942513616 | పేతని రాజేష్ | తండ్రి పితాని | ఇంటి నెం.26-244, బుట్టాయిగూడెం రోడ్డు, పద్మా థియేటర్ దగ్గర, జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం మండలం, పశ్చిమగోదావరి, ఆంధ్రప్రదేశ్ - 534447 | 02-11-2024 | 69,830.35 |

**వేలం తేది : 27 మార్చి 2025న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- **అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**